# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

బుధవారం 22 మే 2024

పేజీలు : 10


## ధరణి పెండింగ్ ఫైల్స్‌కు పరిష్కారం వేగవంతంగా చేయాలి

### రెవెన్యూ అధికారులను ఆదేశించిన కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 21) : ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండ బాధ్యతగా పని చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు కలెక్టర్ శశాంక సూచించారు. మంగళవారం నాడు కలెక్టరేట్‌లో ధరణి దరఖాస్తుల పరిశీలన, ప్రభుత్వ భూముల పరిరక్షణ అంశంపై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

### పండించిన ప్రతి గింజను కొంటాం

# రైతులకు కలెక్టర్ భరోసా

- ఎవ్వరు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి
- దళారులను ఆశ్రయించి నష్టపోవద్దంటూ అన్నదాతకు సూచన
- సదుపాయాలపై అధికారులతో ఆరా
- ఇబ్రహీంపట్నంలో పర్యటన
- ధాన్యం సేకరణ కేంద్రాల పరిశీలన



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 21): రైతు అమ్మాలనుకునే ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ఈ నేపథ్యంలోనే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంగళవారం నాడు కలెక్టర్ సంబంధింత అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం, మెట్టీళ్ల, దండు మైలారంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డితో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం, మెట్టీళ్లలోని ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటి, పటేల్ గూడలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలను ఆయన పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యానికి తరుగు ఏమైనా తీస్తున్నారా.? అని రైతులను ప్రశ్నించగా... అలాంటిదేమీ లేదని రైతులు సమాధానమిచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులుంటే అధికారులకు తెలియజేయాలని, జిల్లా స్థాయిలో సివిల్ సప్లయ్ అధికారి ఫోన్ నెంబర్ (7995050714)కు, రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ (1967)కు ఫిర్యాదులు, సలహాలు, సూచనలు తెలియజేయవచ్చని కలెక్టర్ రైతులకు సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగతా 2లో

## ఆదర్శ పాఠశాలలో చేపడుతున్న పనుల్లో నాణ్యత పాటించాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (మే 21)ః అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనుల్లో నాణ్యత పాటించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం బోంరాస్ పేట్ మండలం లోని చౌదరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పూర్యా నాయక్ తాండ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపడుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిగతా 3లో



## దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

### డీసీసీ చీఫ్ చల్లా నర్సింహ్మారెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 21) : దివంగత భారత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని, సాంకేతిక రంగంలో రాజీవ్ గాంధీ వేసిన బాటలే నేడు భారతదేశంలోని సాంకేతిక విప్లవానికి ప్రధాన కారణాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట కూడలిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పలువురు నేతలతో కలిసి పూలమాల వేసే నివాళులర్పించారు. అనంతరం చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఇందిరాగాంధీ మరణానంతరం అత్యంత క్లిష్ట పరిస్థితులలో ఉన్న దేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి అనతి కాలంలోనే ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. మిగతా 2లో

# సర్వే శాఖ ఛాంబర్‌కు ఎప్పుడూ తాళమే

- పూర్తి స్థాయి అధికారి లేక నత్తనడకన సర్వే పనులు
- ఇబ్బంది పడుతున్న రైతులు
- ఆరు నెలలుగా ఇదే పరిస్థితి
- పట్టించుకోని ఉన్నతాధికారులు



సర్వే చాంబర్‌కు తాళం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( మే 21)ః మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా సర్వే అండ్ లాండ్ రికార్డ్ శాఖ అధికారిని ఇతర జిల్లాకు బదిలీ చేసి, రంగా రెడ్డి జిల్లా అధికారి శ్రీనివాస్ కు ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించారు. దీనితో, గత ఆరు నెలలుగా ఇంచార్జీ అధికారితోనే నెట్టుకొస్తున్నారు. ఇప్పటి వరకు పూర్తి స్థాయి అధికారిని నియ మేం చలేక పోయారు.

ఇక ఈ ఇంచార్జీ (సర్వే అండ్ లాండ్ రికార్డ్ ) అధికారి ఎప్పుడు వస్తు న్నాడో ఎప్పుడు పోతు న్నాడో అర్థం కాని పరిస్థితి. ఎప్పుడు చూసినా సర్వే అండ్ లాండ్ రికార్డ్ శాఖ అధికారి ఛాంబర్ కు తాలమే దర్శనం ఇస్తోంది. పూర్తి స్థాయి అధికారి లేక పోవటం శోచనీయం: రాష్ట్ర రాజధాని హైద రాబాద్ మహా నగరానికి ఆనుకుని ఉన్న మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో భూములకు విలువ ఎక్కువ. రాష్ట్రానికి రెవెన్యూ ను సమ కూ ర్చుతున్న జిల్లాలో మేడ్చల్ - మల్కా జిగిరి జిల్లాది ముఖ్య పాత్ర అనటంలో సందే హం లేదు. అందువల్ల జిల్లాలో భూ సమస్యలు కూడా ఎక్కువే. ఈ భూ సమస్యల ను పరిష్కరించటంలో సర్వే అండ్ లాండ్ రికార్డ్ శాఖ కీలక పాత్ర పొస్తుందనటంలో సందేహం లేదు. అటువంటి శాఖకు పూర్తి స్థాయి అధికారిని నియమించక పోవటం శోచనీయం.భూ సమస్యలు:మేడ్చల్ జిల్లా జీడిమెట్ల - సుచిత్ర కు సమీపంలో తాజాగా మాజీ మంత్రి మల్లారెడ్డికి అలాగే ఇతరులకు మధ్య భూ ఆక్రమణ సమస్య ఉత్పన్నమైన విషయం తెలిసిందే. ఈ సమస్య పరిష్కారానికి తిరిగి సర్వే చేయించాలని అధి కారులు నిర్ణ యించిన విషయం కూడా తెలిసిందే. ఈ నేపద్యంలో మేడ్చల్ జిల్లా సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ శాఖ పాత్ర కీలక మన్న విషయం తెలిసిందే. ఇటువంటి పరిస్థితిలో ఇంచార్జీ అధి కారి పాల నలో సమస్య ఎంత సత్వరం పరిష్కా రమవుతుందనేది ప్రశ్న. మిగతా 3లో

# పదవులతో నిమిత్తం లేకుండా పనిచేస్తున్న నిస్వార్థ సేవకుడు గోలి

- నాగిల్లలో ఘనంగా బిఆర్ఎస్ నేత గోలి జన్మదిన వేడుకలు
- జన్మదిన కేక్ కట్‌చేసి గ్రామంలోని రహదారుల వెంట మొక్కలు నాటిన బిఆర్ఎస్ నాయకులు
- బిఆర్ఎస్ అభ్యున్నతికి గోలి శ్రీనివాస్‌రెడ్డి కృషిని కొనియాడిన నాయకులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 21): దశాబ్దాల రాజకీయ జీవితంలో పదవులతో నిమిత్తం లేకుండా అనునిత్యం ప్రజాసేవకు పాటుపడుతున్న నిస్వార్థ సేవకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి అని మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొనియాడారు. ఆపద అని వచ్చన పేద, మధ్య తరగతివర్గాల ప్రజలంద రికి అండగా ఉంటున్న ఆయనకు భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని వారు కోరారు. నాగిల్ల గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఫుడ్ కమీషన్ మాజీ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ గ్రామకమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, రైతుసమన్వయసమితి గ్రామకమిటి మాజీ అధ్యక్షులు పాలకూర్ల రాజుగౌడ్, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలిలో గోలి చిత్రపటాన్ని ఉంచి జన్మదిన కేక్ కట్‌చేసి ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం బాణాసంచా కాల్చి గ్రామంలోని రహదారుల వెంట వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డుసభ్యులు పులికంటి మహేష్, తెలంగాణ ఉద్యమ నాయకులు బరిగెల రాములు, బిఆర్ఎస్, జిఎస్ఆర్ యువసేన నాయకులు పల్లెటి చంద్రయ్య, బొల్లు తిరుపతయ్య, బొల్లు కృష్ణ, వడ్డెమోని శేఖర్, బండ శ్రీనివాస్, వడ్డెమోని యాదయ్య, వెంకటేష్,, పల్లెటి తిరుపతి, చాట్ల కృష్ణ, బందెల జగన్, మిల్లు జంగయ్య, సురమళ్ళ జైపాల్, హనుమండ్ల చెన్నయ్య, చాట్ల నర్సింహా, సురమళ్ళ రాందాస్, వడ్డెమోని శివకృష్ణ, సురమళ్ళ యాదగిరి, వడ్డెమోని మహేష్, గుడిగ జంగయ్య పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి

- భారతదేశానికి ఆరవ ప్రధానమంత్రి 40 ఏళ్లకే స్వర్గీయ రాజీవ్ గాంధీ - స్వర్గీయ మాజీ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి దేశానికి చేసిన సేవలు..





బాలాపూర్ మేజర్ న్యూస్( మే 21): స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువ లేనివిని కార్పొరేషన్ మేయర్ పారిజాత రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొయ పల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేషన్ మేయర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పిసిసి మెంబర్ ఎలిమిటి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... రాజీవ్ గాంధీ 1896లో జాతీయ విద్యా విధానాన్ని దేశమంతా విస్తరించే ప్రయత్నం చేశారని అన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ... మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివేని కొనియాడారు. మేయర్ పారిజాత రెడ్డి మాట్లాడుతూ.... భారత ఆరవ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 40 ఏళ్ల వయసులో దేశానికి ప్రధాని అయ్యారు. ఆయన పదవీకాలంలో గొప్ప నిర్ణయాలు తీసుకొని ఎంతో ఉపయోగకరమైవినగా నేటికీ నిరూపితామయ్యాయిన్నారు. భారతదేశంలో జవహార్ నవోదయ విద్యాలయాలను స్థాపించారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఎంతోగానో ప్రోత్సహించారు. కంప్యూటర్ల వినియోగానికి ఊతమిచ్చారు. ఆయన సూపర్ కంప్యూటర్ల రూపకల్పనకు ప్రోత్సాహాన్ని అందించారు. భారతదేశాన్ని ఆర్థిక వ్యవస్థ సరళికృతం చేసేందుకు ప్రయత్నించారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు మరువలేనివని కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీసీసీ మెంబర్ ఎలిమిటీ అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారి సత్యనారాయణ,పుట్టగొళ్ల జగన్, యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి,కార్పొరేటర్లు బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, చప్పిడి సంతోష్ రెడ్డి, మర్రి హనుమంత రెడ్డి, గట్టు బాలకృష్ణ సుభాన్ యాదవ్, జెక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, బోయపల్లి వెంకటరెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, కర్రె కిష్టన్న, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, టేకుల శశిధర్ రెడ్డి, పొన్నాల రాజేందర్ ప్రతాపరెడ్డి, నీరుడు శ్రీరాములు, శ్రీధర్, గిరి ముదిరాజ్, టేకుల సుధాకర్ రెడ్డి, నరహరి గౌడ్, దిండు శ్రీనివాస్ గౌడ్, ఉమేష్, యాదయ్య, సామ గౌడ్, భాను, వినోద్ నాయక్, మహమ్మద్, యువకులు, అభిమానులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి అభివృద్ధి ప్రధాత కసిరెడ్డికి రాష్ట్ర క్యాబినెట్‌లో స్థానం కల్పించాలి : కెఎన్ఆర్ సేవాదళం అధ్యక్షులు మహ్మాద్ బాబా



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 21):బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేతగా పేద విద్యార్థులకు ఉచిత విద్యనందిస్తూ, శాసనమండలి సభ్యులుగా నియోజకవర్గంలోని గ్రామ గ్రామానా అభివృద్ధి పనులకు బీజం వేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఈ దఫా రాష్ట్ర క్యాబినెట్‌లో స్థానం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవచూపాలని కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు మెకానిక్ బాబా విజ్ఞప్తి చేశారు.బీడుభూములతో ఉమ్మడి జిల్లాలోనే వెనుకబడ్డ కల్వకుర్తి నియోజకవర్గానికి సాగునీటి కాలువల సాధన మొదలుకొని అన్ని మండలాల్లో పార్టీలకతీతంగా ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేసిన కసిరెడ్డి ప్రజలందరి మన్ననలు పొందుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గ విస్థరణకు శ్రీకారం చుట్టనున్న నేటి తరుణంలో నిస్వార్థంగా ప్రజాసేవకై రాజకీయాల్లోకి వచ్చి మచ్చలేని నేతగా గుర్తింపు పొందిన కసిరెడ్డికి మంత్రిపదవి ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వ హాయంలో కసిరెడ్డి నారాయణరెడ్డి శాసనమండలి సభ్యులుగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సిసి రోడ్ల నిర్మాణాలు, బిటి రోడ్లు, మట్టి రోడ్ల నిర్మాణాలతో పాటు మారుమూల గ్రామంలోని ఏ పేదకు ఆపద వచ్చినా అండగా తానున్నాని సహాయ సహకారాలు అందించిన నేత అన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో తొందరలో జరిగే క్యాబినెట్ విస్థరణలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి స్థానం ఇవ్వాలని బాబా కోరారు.

# దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

మొదటిపేజీ తరువాయి...

రాష్ట్ర సాంకేతిక రంగాలలో ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు హైదరాబాదులో అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేయడానికి మూల కారణయ్యాయని, ఈ నిర్ణయంతోనే హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మార్చారని ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు అనుకూలంగానే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ముందుకు తీసుకుపోయేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చల్లా బాలరెడ్డి, శ్రీశైలం, బాలామణి, మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, సీనియర్ నాయకులు సిద్దాల దశరథ్, సురేందర్ రెడ్డి, పల్లి జంగయ్య, మూల హనుమంత రెడ్డి, రవి గౌడ్, భూపాల్ రెడ్డి, శ్రీనివాసు, దీక్షిత్, మహిళా నాయకురాలు పద్మా రెడ్డి, పద్మశ్రీ, అరుణ, గంగమ్మ, లక్ష్మి, కాలనీవాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కలెక్టర్ భరోసా

మొదటిపేజీ తరువాయి...

దాన్యం సేకరించే కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు సేవలందించేలా ఏర్పాట్లు ఉండాలని, రైస్ మిల్లుల వద్ద కూడా ధాన్యం లోడ్‌లతో కూడిన లారీలు నిలిచి ఉండకుండా ఎప్పటికప్పుడు ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తరలింపులో జాప్యానికి తావులేకుండా చూడాలని, వాతావరణం అనుకూలించిన వెంటనే ధాన్యం నిల్వలు లిఫ్టింగ్ జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రైతులు ఆందోళన చెందవద్దు

అకాల వర్షాలను చూసి రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ భరోసా కల్పించారు. తొందరపడి దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని తెలిపారు. వర్షాల వల్ల ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాగా, వాతావరణ పరిస్థితుల గురించి రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ముందస్తుగానే వారిని అప్రమత్తం చేయాలని, తద్వారా ఆరబోసిన ధాన్యం తడవకుండా వారు జాగ్రత్తలు చేపట్టేందుకు వీలుంటుందని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో 33 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినది, 17 కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, ఎక్కడ కూడా తరుగు వంటివి లేకుండా గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉంచామని, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే రైతులు నేరుగా జిల్లా అధికారుల దృష్టికి తేవచ్చని, జిల్లా స్థాయిలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డీసీఓ ధాత్రి దేవి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మనోహర్ కుమార్ రాథోడ్, సివిల్ సప్లైస్ డీ.ఎం విజయ లక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ధరణి పెండింగ్ ఫైల్స్‌కు పరిష్కారం వేగవంతంగా చేయాలి

ఘొదటిపేజీ తరువాయి...

దరణి పోర్టల్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఏ విధంగా పరిష్కరించాలనే విషయంపై ఆర్డీఓలకు, తహసీల్దార్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గడువులోపల పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి ఆన్‌లైన్‌లోనే కాకుండా ఫైల్స్ రూపంలో కూడా నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలతో పూర్తిస్థాయిలో కలెక్టరేట్‌కు సమర్పించాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలనకై మే 31 తేదీ వరకు పెండింగ్ సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, చాల బాధ్యతతోపాటు వేగవంతంగా పూర్తీ చేయాలన్నారు. ప్రతి మండలంలోని గ్రామాల వారీగా ప్రభుత్వ భూముల వివరాలు ప్రతి తహసీల్దార్ వద్ద ఉండాలని, ధరణి దరఖస్తులను అందుబాటులో ఉన్న రికార్డుల ద్వారా పరిశీలించి పూర్తి చేయాలన్నారు. మాడ్యూల వారీగా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ప్రతి దరఖాస్తును పరిష్కరించేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, ఆర్డీఓలు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిలువెత్తు నిదర్శనం...యువ నాయకుడి ఆలోచన విధానం

- గోరంటి చేసిన సేవ ఓ ముస్లిం కుటుంబంను ప్రమాదం నుండి కాపాడింది
- మద్యం మత్తులో ఉన్నది అమాయకులు కాదు దొంగలుగా తేల్చిన పోలీసులు

ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 21):సేవ చేసే గుణం, మనుషులో ఇక మానవత్వం బ్రతికే ఉందనే తత్వం కీసర బీఆర్ఎస్ పార్టీ మీడియా సెల్ అధ్యక్షుడు గోరంటి ప్రవీణ్ చేసిన సేవలో మరోసారి నిరూపితమైంది. గోరంటి ప్రవీణ్ తన ముందు జరుగుతున్న ఓ ప్రమాదంను జరుగకుండా నివారించి స్థానికుల చేత శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళితే....యువకుడు ప్రవీణ్ తన స్వంత పని నిమిత్తం ఉప్పల్ నుండి ఘట్కేసర్ రాంపల్లి వైపుగా కీసరకు వచ్చే ప్రయాణంలో ఘట్కేసర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలోని ఎస్ ఎస్ బేకరీ వద్ద మంచినీటి కోసం ఆగాడు. కాగా అక్కడే మద్యం మత్తులో ఓ ముస్లిం కుటుంబం భార్యాభర్తలు ఇద్దరు మగ పిల్లలతో వాహనం నడిపే ప్రయత్నం చేస్తున్నాడు. అందులో ముస్లిం భార్యాభర్తలు పూర్తిస్థాయిలో మద్యం సేవించి ముందు వచ్చే భారీలారిని ఢీకొట్టే ప్రమాదం పరిస్థితిని గుర్తించిన గోరంటి ప్రవీణ్ వారిని నివారించాడు. వారి మానసిక పరిస్థితిని గమనించి 100కి సమాచారం అందించి చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స సైతం చూపించారు.



- మద్యం మత్తులో ఉన్నది అమాయకులు కాదు దొంగలుగా తేల్చిన ఘట్కేసర్ పోలీసులు...

ప్రమాదం జరిగిందని వారిని కాపాడే ప్రయత్నం చేసినా గోరంటి ప్రవీణ్ ఆయనకి తెలియకుండానే ఓ దొంగల ముఠాని పోలీసులకు పట్టించాడు. మద్యం మత్తులో ఉన్న నగరంలోని మలక్ పెట్ కి చెందిన ముస్లిం భార్యాభర్తలు వినియోగించిన ఆక్టివా బైక్, వారి వద్దనున్న నాలుగు మొబైల్ ఫోన్లు మలక్ పేట ప్రాంతానికి చెందిన పలువురివిగా పోలీసులు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొనే పోలీసులు విచారణ చేస్తూ ప్రవీణ్ చేసిన సహయంకు పోలీసులు సైతం నీలాంటి యువత నేటి సమాజంకు అవసరమని ప్రత్యేకంగా ప్రశంసించారు.

# ఆదర్శ పాఠశాలలో చేపడుతున్న పనుల్లో నాణ్యత పాటించాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

మొదటిపేజీ తరువాయి...

అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల ఆవరణలో చేపట్టిన పనులను పరిశీలిస్తూ మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలు అయిన మంచి నేటి సౌకర్యం, టాయిలెట్స్ మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టాలన్నారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులను మంజూరు అయిన నిధుల ద్వారా పక్కగా పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. చేపడుతున్న పనులన్నీ నాణ్యతగా ఉండాలని అదేవిధంగా వర్షాలు కురిసే సమయాల్లో లీకేజీలు ఉంటే సరి చేసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అత్యవసరమైన పనులను గుర్తించి వాటిని చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చౌదరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యుత్తు పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పూర్యానాయక్ తాండ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో శ్రీదేవి, పంచాయతీరాజ్ డిఇ సుదర్శన్ రావు, ఎంఈఓ రామ్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి రెడ్డి , పంచాయతీ కార్యదర్శులు సూర్య ప్రకాష్, సి యాదగిరి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్వే శాఖ ఛాంబర్‌కు ఎప్పుడూ తాలమే

మొదటిపేజీ తరువాయి...

**లక్ష్మాపూర్, బర్సిగూడాలో భూ సర్వే సమస్య ఎక్కడిదక్కడే:**

జిల్లాలోని మూడుచింతల పల్లి మండలం లాక్ష్మాపూర్ గ్రామంలో,కీసర మండలంలోని భోగారం అనుబంధ గ్రామం బర్సిగూడాలో గ్రామ నక్షలో సర్వే నెంబర్లు లేక రైతులు అనేక ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. సర్వే నెంబర్లను సరి చేసి,నక్ష ఏర్పాటు చేసి రైతులకు పాసు పుస్తకాలు జారీ చేసేందుకు గత ప్రభుత్వం హయాంలోని నిర్ణయం జరిగింది. ఆ మేరకు పూర్తి స్థాయిలో తిరిగి భూములను సర్వే చేశారు.

అయితే, ఇంకా కొంత మంది రైతు లు తమకు పాసు పుస్తకాలు రాలేదని, సర్వే నెంబర్లను పూర్తిగా నమోదు చేయలే దని రైతులు ఫిర్యాదులు చేశారు. దీనితో భూముల సర్వే ను పూర్తి చేసి, రైతులకు పాసు పుస్తకాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ అధికా రికి ఇంతకు ముందే జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. అయితే, పాత అధికారి బదిలీ కావటంతో ఆ పనులు పెండింగ్ లో పడిపోయాయి. కొత్త ఇంచార్జీ అధికారి ఆ పనుల విషయం ఎంత మేరకు చేశారన్నది కూడా ప్రశ్న గానే మిగిలిపోయింది.

**సర్వే చేయక జటిలమౌతున్న అంకిరెడ్డి పల్లి భూ సమస్య:**

మేడ్చల్ జిల్లా కీసర మండలం అంకిరెడ్డి పల్లి గ్రామం అలాగే, యాదాద్రి జిల్లా బొమ్మల రామారం మండలం రామలింగం పల్లి గ్రామాల మధ్య అనేక ఏళ్లుగా సరిహద్దు భూ సమస్య ఉంది. దీని పరిష్కారానికి గత ప్రభుత్వం హయాంలోని ఉమ్మడి సర్వే నిర్వహించాలని జిల్లా ఉన్నతాధికారులు నిర్వహించారు. అయితే, సర్వే పనులు ఇప్పటికీ మొదలు కాకకోవటం మూలంగా సమస్య మరింత జటిలం అవుతోందనీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా సర్వే అండ్ లాండ్ రికార్డ్ శాఖ లాంటి ముఖ్యమైన శాఖకు పూర్తి స్థాయి అధికారి లేక పోవటం మూలంగా ఈ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేక పోతున్నాయన్న విమర్శలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి.

# అక్రమ నిర్మాణాలు కూల్చివేత



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 21):ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యదర్శి శశి కుమార్ హెచ్చరించారు. సర్వే నెంబర్ 869 ప్రభుత్వ స్థలంలో అక్రమ ఇంటి నిర్మాణాల ను పంచాయతీ కార్యదర్శి శశి కుమార్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో కూల్చివేయించారు. ప్రభుత్వ, పార్కు స్థలాల్లో నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కూల్చివేస్తామన్నారు.

# వర్షానికి కూలిన అంగన్‌వాడీ భవనం

డిప్యూటీ తహసీల్దార్ సురేశ్‌కుమార్‌కు వినతి పత్రం అందిస్తున్న కౌన్సిలర్ తదితరులు



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 21):
కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గుండ్లకుంట గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి అంగన్‌వాడీ భవనం కూలిపోయింది. భవనం కూలిపోవడంతో మంగళవారం కౌన్సిలర్ బీయం రమేశ్, చందు, మోహన్ తదితరులు కొడంగల్‌లో డిప్యూటీ తహసీల్దార్ సురేశ్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు.

# అనూష పైచదువులకు ఉప్పల చేయూత



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మే 21) : నిలయ్‌గూడ గ్రామము త్రిపురారం మండలం నల్లగొండ జిల్లాకు చెందిన అలకుంట అనూష ఇంటర్మీడియట్ ఎంపిసీ గ్రూప్‌లో 967 సాధించింది. అనూష పై చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో ఉప్పల చారలబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జడ్పీటీసి, మీషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్‌ని మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో సంప్రదించారు. వెంటనే స్పందించాన ఉప్పల వెంకటేష్ అనూష ను శాలువాతో సన్మానించి అనూష బిటెక్ సిఎస్ఈ పై చదువుల కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఎప్పుడు అండగా ఉంటుందని ట్రస్టు ద్వారా అమ్మాయిని చదివిస్తున్నాని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనూష తండ్రి ఎంకన్న, తల్లి శ్రీదేవి, తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి వెంకటాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతంచేయాలని కోరిన దేవాలయ చైర్మన్ ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్

ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 21): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయకమిటీ చైర్మన్ ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆలయ ఆవరణలో ఆయన కమిటీ సభ్యుల తో కలిసి బ్రహ్మోత్సవాల వివరాలను వెల్లడించారు. నేటి నుంచి ఈ నెల 26 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. నేడు సాముహిక విష్ణు సహస్రనామ పారాయణము విశ్వక్సేన ఆరాధన, పుణ్యహవాచనం, దీక్షాధారణ దీక్ష సంకల్పం, రక్షాబంధన, అంకురా ర్పణం, అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణం బలిహరణ. మంత్రపుష్పం, 23న సుప్రభాతసేవ, నిత్యహోమం, బలిహరణము. స్వామివారి కల్యాణమహోత్సవము, సాయంత్రం హనుమంత సేవ, 24న సుప్రభాత సేవ, నిత్యహోమం, నివేధన మంత్రపుష్పం, గరుడసేవ, 25న ఉదయం రథోత్సవము. సాయంత్రం శేషవాహన సేవ, 26న చక్రతీర్థ. మంత్ర పుష్పం, సామహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం కార్యక్రమాలు



ఉంటాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండ అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయ ఆవరణలో చలువపందిళ్ళు, తాగునీటి సౌకర్యం, వాహనాల కోసం పార్కిం గ్ వంటి వసతులు కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నవీన్, శంకర్, లింగం, అంకన్న, రామకృష్ణారెడ్డి, కట్ట శేఖర్, మాజీ సర్పంచ్ బాలరాజ్ గౌడ్, నాయకులు నీరుడు శ్రీనివాస్, బుర్ర వెంకటేష్ గౌడ్, బాలరాజ్ గౌడ్, సుధాకర్, ప్రభాకర్, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖశాంతులతో విరాజిల్లాలి

▶▶ వెంకమ్మగూడలో వైభవంగా ఎల్లమ్మ దేవత కళ్యాణోత్సవం ▶▶ ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 21): ఎల్లమ్మ దేవత అనుగ్రహంతో ప్రజలంతా సుఖశాంతులతో విరాజిల్లాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు ఆకాంక్షించారు. సమాజహితానికి పాటుపడేవారికి దైవానుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని వారు పేర్కొన్నారు. నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలోని ఎల్లమ్మ దేవత ఆలయంలో మంగళవారం అమ్మవారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణోత్సవ అనంతరం అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ దైవ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక భావాలను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని కోరారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతిని కాంక్షించి అనేక సంక్షేమ పధకాలు అమలుచేయడంతో పాటు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామలను అమలుచేస్తూ ప్రజా ప్రభుత్వంగా గుర్తింపుపొందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ రజనీతవీరేందర్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగ నర్సింహులు, ఎంపిటిసిలు కుమారస్వామిగౌడ్, కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండాల వేణు గోపాల్ , గుండాల సములయ్యా , రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కూలీలందరికీ వెంటనే పని కల్పించాలి

●చింతపట్లలో సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం ●వ్యవసాయ కార్మిక సంఘం నేతలు పెరుమండ్ల అంజయ్య , సిహెచ్ సత్యం

యాచారం మేజర్ న్యూస్ ( మే 21): ఉపాధి కూలీలందరికీ వెంటనే పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల అంజయ్య. సంఘం మాజీ అధ్యక్షుడు సిహెచ్ సత్యం డిమాండ్ చేశారు. మంగళవారం అనంతరం . మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ రైతుల భూముల్లో పని చేయించు కోవడానికి ముందుకు రావడం లేదని దరఖాస్తులు పెట్టుకున్న కూలీలకు పని కల్పించక పోవడం దుర్మార్గం . పని కల్పించక పోతే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి అన్న ఇవ్వాలి 4 నెలల నుండి పని చేస్తున్నా పే స్లిప్పులు ఇవ్వాలని ..అధికారులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ ఇప్పటివరకు పే స్లిప్పులు ఇవ్వక పోవడం, దుర్మార్గం పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అన్నారు. మెడికల్ కిట్టు అందుబాటులో లేదు ,వాటర్ లేదు, నీడ కల్పించలేదు. కూలీల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మానుకోవాలి ఈ కార్య క్రమంలో గిరి ప్రభాకర్. కోరేంక రమేష్ తదితరులు పాల్గొన్నారు.





గండిపేట్, మేజర్ న్యూస్ (మే 21) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ప్రమా దక రంగా ఉన్న విద్యుత్ స్తంభాలపై అధి కారులు దృష్టి సారిం చాలని కృష్ణా రెడ్డి కాలనీ వాసులు కోరు తున్నారు. కార్పోరేషన్ పరిధిలోని కృష్ణారెడ్డి కాలనీలో పడి పోవడానికి విద్యుత్ స్తంభం సిద్ధంగా ఉందన్నారు. రోజుల తరబడి విద్యుత్ స్తం భం ప్రమా ద కరంగా ఉన్న ప్పటికీ పరిష్క రిం చడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని తెలిపారు. ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు ఊగుతూ ఉండటంతో స్థానికంగా ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. నూతన స్తంభాన్ని ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## నాలా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఆర్డీవో, తహసీల్దార్‌లకు వినతిపత్రం అందజేసిన రైతులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 21): పామ్ ల్యాండ్ పేరుతో నాలా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని రైతులు కందుకూరు ఆర్డీవో సూరజ్‌కుమార్, తాహసీల్దార్ గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో 647. 48,49,51,52,655 సర్వే నంబర్లలో విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది 72 ఎకరాలు కొనుగోలు చేసి పామ్‌ల్యాండ్ చేస్తున్నారు. దానితో ఎన్నో ఏళ్ల నుండి ఉన్న నాలా తీసివేసి ప్రహరి గోడ నిర్మాణం చేపడుతున్నారని, దానిలో వందల మంది రైతులకు అనేక ఇబ్బందులు పడుతారని ఆవేదన చెందారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, ఉన్ని వెంకటయ్య, బిక్షపతి, నర్సింహ, రాకేష్ గౌడ్, చెంద్రారెడ్డి, శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.



## దివ్యాంగుడికి ఆర్థిక సహాయం అందించిన సౌడపు వెంకటేష్ గౌడ్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 21) కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు, కందుకూరు గ్రామ మాజీ వార్డు సభ్యులు సౌడపు వెంకటేష్ గౌడ్ దివ్యాంగుడైన సుధాకర్‌కు ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం వెంక టేష్ గౌడ్ కుతూరు విహ పుట్టినరోజును పురస్కరించుకుని దివ్యాంగులైన సుధాకర్ స్వయంకృషితో ఎదగాలని ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన తెలిపారు. దీనితో సహాయం పొందిన సుధాకర్, వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు అవగాహన సదస్సు



మంచాల, మేజర్ న్యూస్ (మే 21) : మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల వ్యవసాయ అధికారి జ్యోతిశ్రీ సమక్షంలో మంగళవారం ఉద్యానశాఖ అధికారి కనకలక్ష్మి ఆయా గ్రామాల రైతులకు ఆయిల్ ఫామ్ పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటల ఆవశ్యకత, దాని లాభాల గురించి వివరించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గురించి వివరించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ ఆయిల్ ఫామ్ సాగు చేయడం వల్ల రైతులకు అధిక లాభాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వెంకటేశ్వర్లు, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, ఏఈవోలు సాయి సిరి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ వికాస్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లోనే చేరండి



మంచాల, మేజర్ న్యూస్ (మే 21) : ప్రైవేట్ కళాశాలలకు మించిన మెరుగైన విద్యాబోధన అందిస్తున్న ప్రభుత్వ జూని యర్ కళాశాలల్లోనే విద్యా ర్థులను చేర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఇంటింటికీ తిరిగారు. పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. జూన్ 1వ తేది నుండి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో ఉన్న మెరుగైన వసతులను వివరించారు. ఉపకార వేతనాలు, ఉచిత పుస్తకాలు అందజేత తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. అధ్యాపకులు ఆనంద్, సంపత్ కుమార్, జంగయ్య, హనీఫ్, అనీల్, నాగేశ్వర్, గీతారాణి, రాజేష్, నరేష్ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 21) : దివంగత నేత భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయమని డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం చేవెళ్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడానికి కేంద్రం నుంచి గ్రామపంచాయతీలకు నేరుగా నిధులను పంపించే వ్యవస్థను ఆనాటి ప్రధానిగా రాజీవ్‌గాంధీ రూపొందించారన్నారు. స్థానిక సంస్థలు గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేసిన గొప్ప మహనీయుడు రాజీవ్‌గాంధీ అని, ఆయన ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉందన్నారు. పేద ప్రజల గుండెల్లో రాజీవ్‌గాంధీ సేవలు మరిచిపోలేనివని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, మండల అధ్యక్షుడు పాండుయాదవ్, ఎన్ఎస్‌యూఐ మాజీ జిల్లా అధ్యక్షుడు, మీర్జగూడ మాజీ సర్పంచ్ భీమయ్య, నాయకులు అత్తెల్లి రవీందర్‌రెడ్డి, మాణిక్యం, దుర్గాప్రసాద్, ప్రభాకర్ ఉన్నారు.

# యువత భవితకు భరోసా వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం

● సెట్విన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 450 మంది విద్యార్థులకు పరీక్షల నిర్వహణ ● పరీక్షలను పరిశీలించిన సెట్విన్ ఎం.డి వేణు గోపాల్ రావు



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 21): యువత భవితకు భరోసాగా పీర్జాదిగూడ వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం మారిందని ఎం డి వేణుగోపాల్ రావు అన్నారు.తెలంగాణ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్ లో వివిధ వృత్తి, విద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలు, వ్రాయు విధానాన్ని సెట్విన్ ఎం.డి వేణుగోపాల్ రావు, మేడిపల్లి సెంటర్ ఇంచార్జ్ వనజతో కలిసి పరిశీలించారు.సెట్విన్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటిషియన్, ఫ్యాషన్



సెట్విన్ సెంటర్ లో జరుగుతున్న పరీక్షలను పరిశీలిస్తున్న ఎం డి వేణుగోపాల్ రావు

డిసైనింగ్, ఏసీ, ఫ్రిడ్జ్, మొబైల్ రిపేరింగ్, మగ్గం వర్క్స్, జ్యూట్, పేపర్ బ్యాగ్ మొదలైన కోర్సులలో శిక్షణ పొందిన నగరంలోని వివిధ కేంద్రాలలో శిక్షణ పొందిన సుమారు 450 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఇక్కడ సెంటర్ లో పరీక్షలు రాస్తున్నారని వనజ తెలిపారు.3 రోజుల పాటు జరిగే ఈ పరీక్షల నిర్వహణకు విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించామని, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.వచ్చే వారం నుండి కొత్త బ్యాచ్ లకు శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.నగరంలోని నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు ఆసక్తి కలిగిన వారు అవకాశాన్ని వినియోగించుకొని వృత్తివిద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొంది తాము ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పైన తెలిపిన కోర్సులు వాటి వివరాల కోసం సెట్విన్ ఫోన్ నెంబర్ 7207816959 ను సంప్రదించవచ్చని తెలిపారు.

# ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎన్.శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎన్.శంకర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 21): ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎన్.శంకర్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల వికారాబాద్ లో నిర్వహించిన చీఫ్ సూపరింటెండెనీట్స్, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్స్,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ మెంబెర్ల, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మౌలిక వసతుల కల్పన తో పాటు తాగునీరు, నిరంతర విద్యుత్తు సదుపాయం ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం , రెండవ సంవత్సరం అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుండి జూన్ 3వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుండి 12 గంటల వరకు అదేవిధంగా రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు రెండు దఫాలుగా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సప్లీమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు గాను వికారాబాద్ లో 5, తాండూర్ లో 4, పరిగిలో 4 పరీక్ష కేంద్రాలను అదేవిధంగా నవాబ్ పేట్, పెద్దేముల్, మర్పల్లి, మోమిన్ పేట్, దోమ, కొడంగల్, కుల్కచెర్ల మండలాల్లో ఒక్కో పరీక్ష కేంద్రం చొప్పున మొత్తం 20 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం జనరల్, ఒకేషనల్ కోర్సులలో కలిపి 7831 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్ష లకు 4621 మంది , రెండవ సంవత్సరం పరీక్షలకు 3210 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలనన్నారు . పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను పరీక్ష సమయం లో మూసి వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్ష సమయం లో మెడికల్ సిబ్బంది సరైన మందులతో అందుబాటులో ఉండాలన్నారు.పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో డిఈసి సభ్యులు రాజమోహన్ రావు, బుచ్చయ్య, ప్రిన్సిపాళ్ళు నర్సింహా రెడ్డి, చెన్నయ్య, సురేశ్వర స్వామి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, జూనియర్ లెక్చరర్లు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

● పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

పూడూరు మేజర్ న్యూస్ (మే 21): ఆధునిక సంస్కరణలతో దేశ అభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి అన్నారు రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని మన్నెగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారని తెలిపారు.ఆధునిక భారతానికి పునాదులు వేసిన మహనీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పలువురు నాయకులు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మాజీ సొసైటీ చైర్మన్ రఘునాథ్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, అజీమ్ పటేల్, శ్రీనివాస్ ఎంపిటిసిలు లక్ష్మణ్, ఆరిఫ్ ఖాన్ మాజీ సర్పంచ్ రాములు మండల మహిళా నాయకురాలు బలమని యువజన సంఘం నాయకులు మోహిన్ పాషా సుభాష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంపై అధికారులు శ్రద్ధ వహించాలి

●ప్రత్యేక అధికారి, తహసిల్దార్ మురళీధర్

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మే 21)ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రత్యేక అధికారి తహసిల్దార్ మురళీధర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలోఆయన మాట్లాడుతూ. వర్షాకాలం ప్రారంభమ వుతున్నందు వలన గ్రామాల్లోని వీధుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బంది పడకుండా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ముఖ్యంగా సైడ్ డ్రైనేజీల శుభ్రపరచాలని,ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ కార్యద ర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.



చాలా గ్రామాల నుండి ప్రజలందరూ తమ గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదని ,త్రాగునీటి సమస్య నెలకొన్న అంటూ ఫిర్యాదులు చేస్తున్నారని ప్రజ సమస్యలు పరిష్కరించడంలో అధికారులు శ్రద్ధ వహించాలని అధికారులను కోరారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పరిశీలన

● మండల స్పెషల్ ఆఫీసర్ సరళ కుమారి



పాఠశాలలో జరుగుతున్న పనులు పరిశీలిస్తున్న సరళ కుమారి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 21)అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కుల్కచర్ల మండలం స్పెషల్ ఆఫీసర్ సరల కుమారి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్, రాంరెడ్డిపల్లి, పోటిగడ్డ తండ, మంచి కుంట తండా, సుబ్య నాయక్ తండా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పథకం కింద జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గడువులోపు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికల్లా అన్ని పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో పాఠశాలల మరమ్మతు పనులు జరు గుతున్నాయని, స్థానికంగా ఉండే సిబ్బంది అంతా పనులు పూర్తిచేసేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఏపీఎం శోభ, సీసీలు, టిఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవం



కళ్యాణ మహోత్సవంలో వేలాదిగా పాల్గొన్న భక్తులు

ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(మే 21) : పోచారం మున్సిపాలిటీ పరిధి ఇస్మాయిల్ ఖాన్ గూడలోని శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవత సహిత శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మదేవి తిరాత్రోత్సవాలలో భాగంగా 35వ వార్షిక కళ్యాణ మహోత్సవం అమ్మవారి ఉపాసకులు(ఫౌండర్, చైర్మన్) ఈగ లలితాక్రిష్ణా ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం రంగరంగ వైభవంగా జరిగింది. పచ్చటి పందిరిలో ఉదయం 7 గంటలకు స్వాతి నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణం, ఉదయం 9.32 నిమిషాలకు స్వాతి నక్షత్రయుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణం వేధపండితుల మత్రోచ్చరణలు, వాయిద్యాలతో వేలాది భక్తుల మధ్య వైభవంగా జరిగింది. అనంతరం భక్తులు స్వామి వారికి, అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. మద్యాహనం భక్తులకు అన్న ధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శణ్ రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, నర్రి ధనలక్ష్మీకాశయ్య, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఈగ లాస్యమధు ముదిరాజ్, ఈగ నందినిరాము ముదిరాజ్, వేలాధి భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ భూనీల సమేత రంగనాధ స్వామి, పద్మావతి గోదాదేవి సహిత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



స్వామి వారి కళ్యాణంలో కూర్చున భక్తులు

ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(మే 21) : పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో మంగళవారం శ్రీ భూనీల సమేత రంగనాథ స్వామి, పద్మావతి గోదాదేవి సహిత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేదపండితుల మత్రోచ్చరణల మధ్య వైభవంగా జరిగింది. శ్రీ రంగనాధ స్వామి దేవస్థానం 16వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పచ్చటి పందిరిలో కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. మద్యాహనం భక్తులకు అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి ఎల్.భాగలక్ష్మీ, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై సమీక్ష

● తాండూరు మండల ప్రత్యేక అధికారి సర్దార్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మే 21)ః అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్ అధికారులు ఉపాధ్యాయులతో మంగళవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సర్దార్ మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపడుతున్న పాఠశాలల మరమ్మత్తులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండలం లో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా మొత్తం 45 పాఠశాలలో మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలలలో చేపడుతున్న మరమ్మత్తులు అన్ని నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. రూపాయలు 47లక్షల 2000 రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపడుతున్న మరమ్మత్తులన్నిటిని ఎంపీడీవో, ఎంఈఓ లు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. వేసవి సెలవులు ముగిసి తిరిగి పాఠశాలలు ప్రారంభించే నాటికల్లా అన్ని పనులు పూర్తి కావాలని ఎంపీడీవో లను ఎంఈఓ లనుఆదేశించారు. మిగిలిన మరమ్మత్తుల పనులు అన్నిటికీ త్వరితంగా ఎస్టిమేషన్లను అందజేయాలని డిఈలు, ఏఈ లను ఆదేశించారు. జూన్ నెలలో పాఠశాలలో పునః ప్రారంభానికి ఘనంగా ఏర్పాట్లు చేయాలనిఅధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోవిశ్వ ప్రసాద్ ఎంఈఓ వెంకటయ్య గౌడ్, ఎంపీ ఓ రతన్ సింగ్ పంచాయతీరాజ్ ఏఈ నందిని రెడ్డి,అగ్రికల్చర్ అధికారి మల్లికార్జున్, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి కిష్టప్ప జైపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు లాలప్ప పక్రోజి,బాలకృష్ణ, రవి,భవాని, షేక్ ఇస్మాయిల్, పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సమీక్షా సమావేశం

● దోమ మండల ప్రత్యేకాధికారి హనుమంత్ రావు



దోమ, మేజర్న్యూస్ (మే 21)ః దోమ మండలంలోని అన్ని పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో సమీక్షసమావేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (మహేష్ బాబు) అధ్యక్షతన జిల్లా పరిపాలన అధికారి (కలెక్టర్) ఆదేశానుసారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మహేష్ బాబు మాట్లాడుతూ... ప్రతి పాఠశాలలో కేటాయించిన పనులన్నీ ఈ నెల చివరిలోగా పూర్తిచేయాలని, పనులకు సంబందించి డబ్బులు 25% మొదటి విడతలో ఏ ఏ పిసి అకౌంట్‌లలో జమకావడం జరిగిందన్నారు. పనులు దశలవారిగా జరుగుతున్న ఫొటోస్ ఏ ఏ పీసీ. ఏ పి పి లో నమోదుచేయాలని అప్పుడే ఎంబీజనరేట్ అవుతుందని, పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ క్లాత్ వచ్చిందని, వాటిని త్వరగా కుట్టించి త్వరగా పాఠశాలల కు అందివ్వాలన్నారు. ఈ పనుల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిచందర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలల యొక్క ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు విధిగా తమ పాఠశాలలు సందర్శించి తమకు కేటాయించిన పనులు ఈ నెల చివరి లోగా 100% పూర్తిచెయ్యాలని, ప్రస్తుతం వరకు పూర్తి చేసిన పనులకు సంబంచి డబ్బులు ఇవ్వాలని, ఈ పనులు వేగవంతం చెయ్యాలని తెలిపారు. యూనిఫామ్ లు కూడా త్వరగా కుట్టి, విద్యార్థులకు పంపిణి అయ్యేవిదంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫిసర్ హనుమంత్ రావు , మండల విద్యాధికారి హరిచందర్, ఎంపిఓ సోమలింగం, ఏపిఓ ఏపీఎం సురేష్ , వివిధ పాఠశాలల జిఎచ్ఎంలు, ప్రధానోపాధ్యాయులు, ఏఏపిసి ఛైర్ పర్సన్‌లు, విఓ లుసి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.



# నేటి తరం యువకుల కృషితో భారత్ వికసిత్ భారత్‌గా మారబోతోంది

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 21):దేశంలో పట్టభద్రులు కేవలం ఉద్యోగులుగా మాత్రమే మిగిలిపోవడం కాదు,స్వయం ఉపాధిని పొందుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మరియు సమాజానికి గణనీయంగా తోడ్పాటును అందించడం అభినందనీయం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ వరంగల్ మరియు ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బిజెపి భువనగిరి అసెంబ్లీ ఇంచార్జీగా ప్రచారం నిర్వహిస్తున్న ఆయనకు భువనగిరి రూరల్ మండలం వడాయిగూడెంలో శెట్టి వంశీ,బబ్బురి మధు,వట్టిపల్లి రమేష్,శెట్టి పవన్ అనే యువ పట్టభద్రులు ఎటువంటి వంట మాస్టర్లు,కార్మికులు లేకుండా స్వయంగా హొటల్ ను నిర్వహిస్తున్న అంశం తన దృష్టికి రాగానే వారి సొంత కాళ్లపై నిలబడి సగర్వంగా పనిలో దైవాన్ని చూసుకుంటూ హొటల్ ను నడుపుతున్న వారిని చూసి సమాజంలో అనేక నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడే యువత ఆదర్శంగా తీసుకోవాలి అని అభినందించారు అదే విధంగా వారిని సన్మానించడం జరిగింది.

# ఎమ్మెల్యే చొరవతో కరెంటు కష్టాలకు చెక్



యాలాల మేజర్ న్యూస్ (మే 21)ః మండల పరిధిలోని యాలాల అనుబంధ గ్రామమైన గోవిందరావుపేట గ్రామంలో గత 30 సంవత్సరాలుగా విద్యుత్ స్తంభాలు లేక సుదూర ప్రాంతంలో ఉన్న స్తంభాల నుండి విద్యుత్ ను వాడుకుంటూ అనేక కష్టనష్టాలను చదివి చూస్తున్న రైతుల కల నేడు నెరవేరింది. రైతుల ఇబ్బందులను పట్టించుకోని గత ప్రభుత్వాల అలసత్వానికి నేడు మండల సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి తెరదించారు. గత ప్రభుత్వాలు ఎన్ని మారినా రైతుల పరిస్థితి,దుస్థితి మాత్రం మారలేదు తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కాకముందే రైతు కష్టాలపై దృష్టి సాధించిందలడానికి గోవిందరావుపేటలో కరెంటు కష్టాలు తీర్చడమే ఉదాహరణ. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని ఒప్పించి గోవిందరావుపేటలో కరెంటు కష్టాలు తీర్చే విధంగా చర్యలు తీసుకునే విధంగా చేయడంతో గోవిందరావుపేట ప్రజలు, రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.పొలాలలో నూతన లైన్లను ఏర్పాటు చేయడంతో రైతులకు ఎంతో సౌరభ్యం చేకూరింది.మంగళవారం రెండు ట్రాన్సుఫరంలను నూతన స్తంభాలు ఏర్పాటు చేయడంతో సుమారు 30 మంది రైతులు లబ్ధి పొందారు.లబ్ధి పొందిన రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా,నాయకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

● వర్ధంతి వేడుకలో కాంగ్రెస్ నాయకులు



యాలాల మేజర్ న్యూస్ (మే 21)ః మండలం కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలుఘనంగా నిర్వహించారు భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు రాజేందర్ రెడ్డీ మాట్లాడుతూ.. దేశాభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ ఎనలేని సేవలందించారని పేదల కోసం చేసిన సేవలకు ప్రజల్లో గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని అన్నారు.రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని అన్నారు. రాజీవ్ గాంధీ నాయకత్వంలో దేశం ముందుకు దూసుకెళ్లిందని కొనియాడారు. టఈ సందర్భంగా రాజీవ్ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పేరి రాజేందర్ రెడ్డీ,జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా,మొయిజ్,నాగయ్య,చిన్న మేస్త్రి, అహ్మద్, గొల్ల చందు, శేఖర్, రజాక్,మారుతి, ఖాసీం,ఉమేష్ నబీ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కేసర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



దోమ, మేజర్న్యూస్ (మే 21)ః దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో మే 21 నుండి జూన్ 02 వరకు నిర్వహించే జిల్లాస్థాయి రూరల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ 2024 ప్రారంభోత్సవానికి క్రీడాకారుల ఆహ్వానం మేరకు హాజరై కొబ్బరి కాయ కొట్టి, ఇరు జట్ల సభ్యుల ముఖ పరిచయం అనంతరం టాస్ వేసి ప్రారంభించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు శ్రీమతి శ్రీ రాజేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో లింగయ్య, శివకుమార్,నరేష్,కేశవులు,మహేందర్,క్రికెట్ అసోసియేషన్ టీం, క్రీడాకారులు,యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే 21) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జగద్గిరిగుట్టకు చెందిన బండి చిరంజీవి గౌడ్ – లావణ్య దంపతుల కుమార్తె రితికీర్తి 6వ పుట్టినరోజు పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు, శామీర్ పేటకు చెందిన తాత అమ్మమ్మ బత్తిని కృష్ణ గౌడ్–ఊర్మిళ దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలి

## • జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



పరిగి, మేజర్ న్యూస్ (మే 21): అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పరిగి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల–1, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల, సయ్యద్ మల్కాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణాలలో అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా చేపడుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల ఆవరణలో చేపట్టిన పనులను పరిశీలిస్తూ మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలు అయిన మంచి నేటి సౌకర్యం, టాయిలెట్స్ మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టాలన్నారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులను మంజూరు అయిన నిధుల ద్వారా పక్కగా పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. చేపడుతున్న పనులన్నీ నాణ్యతగా ఉండాలని అదేవిధంగా వర్షాలు కురిసే సమయాల్లో లీకేజీలు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అత్యవసరమైన పనులను గుర్తించి వాటిని చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సయ్యద్ మల్కాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడను పెంచేందుకు ప్రతిపాదనలు పంపాలని ఆయన అధికారులకు సూచించారు. పరిగి పట్టణ కేంద్రంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళా శక్తి కుట్టు కేంద్రంలో ఏకరూప దుస్తులను ( యూనిఫామ్ )తయారు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ నారాయణ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులకు సంబంధిత పాఠశాలలో తీసుకున్న కొలతల ఆధారంగా దుస్తులను తయారు చేయాలని వారికి సూచించారు. దుస్తుల తయారీలో కూడా నాణ్యతగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మండల తహసిల్దార్ ఆనందరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మండల విద్యాధికారి హరిష్ చంద్ర, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్. గోపాల్ , కృష్ణారెడ్డి, రుక్మిణి సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



# అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కలిసిన డాక్టర్ సంపత్ కుమార్ దంపతులు

## • మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ కుటుంబం



స్పీకర్ ను కలిసిన
డాక్టర్ సంపత్ దంపతులు

తాండూరు మేజర్ న్యూస్ (మే 21): తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మంగళవారం నాడు తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ సంపత్ కుమార్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ నగరంలోని స్పీకర్ ప్రసాద్ కుమార్ నివాసానికి వెళ్లి కలిశారు. డాక్టర్ సంపత్ తన సతీమణి ఇన రాష్ట్ర ఓ బి సి కన్వీనర్ శ్రీమతి సునీత సంపత్‌తో పాటు వారి కూతురైన డాక్టర్ ప్రజ్వ లిత తో కలిసి స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు పూల బొక్కే అందజేశారు. రాజకీయ అంశాల గురించి చర్చించినట్లు తెలుస్తోంది స్పీకర్ ప్రసాద్ కుమార్ తో డాక్టర్ సంపత్ కుమార్ కు మంచి స్నేహ సంబంధాలు కలిగి ఉన్నాయి.

# చెట్ల కొమ్మల నడుమ విద్యుత్ వైర్ల సమస్యతో బీజేఎంసీ హిమగిరినగర్ కాలనీవాసుల ఇక్కట్లు



ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 21) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీలో ప్రమాదకరంగా చెట్ల కొమ్మల నడుమ ఉన్న విద్యుత్ వైర్ల సమస్యతో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. విద్యుత్ స్తంభం, వైర్ల మధ్యలో నుంచి చెట్ల కొమ్మలను తొలగించాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెడుతున్నారని మండిపడ్డారు. నివాసాల మధ్యలో ఈ వైర్లు ఉండటం ద్వారా చెట్ల కొమ్మలు ఈదురు గాలులకు ఊగుతున్నప్పుడు మంటలు ఏర్పడి వాటి నిప్పురవ్వలు ఇళ్లల్లో పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానిక లైన్‌మెన్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా పెడచెవిన పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు నిద్రమత్తును వీడి చెట్ల కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు. లేని పక్షంలో ఈ విషయాన్ని విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

# ప్రజల సంరక్షణ కొరకే కాలనీలలో కామ్యూనిటి కాంటాక్ట్ తనిఖీలు

## • వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి



కార్డెన్ సర్చ్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డిఎస్పి శ్రీనివాస్‌రెడ్డి

వికారాబాద్, మేజర్ న్యూస్ ( మే 21): ప్రజల సంరక్షణ కొరకు కాలనీలలో కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు నిర్వహిస్తున్నామని వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్పలో కామ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గృహకల్ప లోని అనుమానస్ప దమైన వ్యక్తులు, పరిసరాలు మరియు సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేశారు. ఇట్టి తనిఖీలలో 43 ద్వి చక్ర వాహనాలు, 03 ఆటోలు,4 నాలుగు చక్రాల వాహనాలను సిజ్ చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజల సంరక్షణ కొరకే కాలనీ లలో కామ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎవ్వరు కూడా ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దు,ప్రజలు నివసించే చుట్టూ ప్రక్కల ఉన్న పరిసరాలను, నివసించే మనషుల గురించి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూండాలని, ఎవరిపైన అయినా ఏదైనా అనుమానం కల్గితే వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు. సిజ్ చేసిన వాహనాల యజమానులు వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో వాహనాలకు సంబందించిన సరైన పత్రాలను చూపించి తీసుకొని వెళ్ళవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ సిఐ ఏ.నాగరాజు, దారుర్ సీఐ రామకృష్ణ, మోమిన్ పేట్ సిఐ ఆంజనేయులు, వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని 5మంది ఎస్సైలు అరవింద్, శ్రీశైలం, ప్రవంతి, సత్యానారాయణ, వికారాబాద్ సబ్ డివిజన్ అధికారులు మరియు క్యూఆర్టి సిబ్బంది మొత్తం 77 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి
నివాళ్ళు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్ (మే 21): మహేశ్వరం మండల కేంద్రంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ పట్టణ శాఖ అధ్యక్షుడు అల్లే కుమార్ మాట్లాడుతూ..భారత దేశాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి చేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిదని అన్నారు. ఐటి రంగానికి పునాదు చేసి దూరదర్శి,మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ పార్టీ మండల్ జాయింట్ జనరల్ సెక్రటరీగా ఎండి జహంగీర్ ఎంపిక

### ఎమ్మెల్యే చేతుల మీదుగా నియమాక పత్రం అందజేత



యాచారం మేజర్ న్యూస్ ( మే 21): మండల పరిధిలో చింతపట్ల గ్రామానికి చెందిన ఎంపీ జహంగీర్ ను యూత్ కాంగ్రెస్ పార్టీ మండల జైంట్ జనరల్ సెక్రటరీగా ఎంపిక చేశారు. మంగళవారం తొర్రూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో మల్రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే. పార్లమెంటు ఎన్నికలకు నిరంతరం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు పదవులు వస్తాయని అన్నారు. ఏ కార్యకర్త కూడా అధైర్య పడుద్దని భరోసా ఇచ్చారు. ఎండి జాంగిర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో చిన్నతనం నుండి కష్టపడి పని చేశాను. చింతపట్ల గ్రామ జనరల్ సెక్రటరీగా పదవి బాధ్యతలు చేపట్టా రు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏ పని చెప్పినా నిస్వార్థంతో పని చేశానని తెలిపారు. అందుకే నా కష్టాన్ని గుర్తించి యూత్ మండల్ జనరల్ సెక్రటరీ గా ఎంపిక చేయడంలో సహకరించిన నాయకులు మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు. బాలశివుడు . జగన్ మోహన్ రెడ్డి .పాండురంగారెడ్డి. వెంకట్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్. గులాం అక్బర్. వరికుప్పల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ మండల తహసిల్ కార్యాలయాన్ని తరలించిన పాపం కాంగ్రెస్ పార్టీదే



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 21):ఎన్నికల కోడ్ ఉండగా బాలాపూర్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని బడంగ్పేట్ కు తరలించినందుకు నల్ల బ్యాడ్జితో నిరసనగా అఖిలపక్ష నాయకులు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో ఉన్న తాసిల్దార్ కార్యాలయాన్ని బడంగ్ పేటకు తరలించిన పాపం కాంగ్రెస్ పార్టీ దే అని అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జితో నిరసన తెలియజేశారు. అఖిల పక్ష సమావేశానికి వచ్చిన వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు సామాజిక ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ... బాలాపూర్ గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాన్ని తరలించడానికి నిరసనగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ బాలాపూర్ అతిపెద్ద గ్రామం అని అతి ప్రఖ్యాతిగాంచినటువంటి గ్రామం సరూర్నగర్ మండలానికి బాలాపూర్ గ్రామం ఒక గుండెకాయ లాంటిదని, అలాంటి గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు తరలిస్తూ అన్యాయంగా తరలిస్తుంటే బాలాపూర్ గ్రామ ప్రజలు ఆత్మ అభిమానం ఆత్మ గౌరవాన్ని కాపాడుకుంటూ చూస్తూ ఊరుకోలేక ఈ యొక్క నిరసనను వ్యక్తం చేయవలసిన పరిస్థితి దాపురించిందని అన్నారు. అలాంటి సందర్భంలో బాలాపూర్ గ్రామంలో ప్రాథమిక వైద్యశాల ఏర్పాటు చేయలేక మీర్పేట్ కు గతంలో తరలించడం జరిగిందని, అదే తరుణంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ మల్లాపూర్ గ్రామానికి తరలించారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పుడు

### పాత తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన అఖిలపక్షం నాయకులు

బాలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ అతిపెద్ద గ్రామం అని గుర్తించి గత పాలకులు బాలాపూర్ గ్రామాన్ని మండలంగా గుర్తించి గత ప్రజాప్రతినిధులు కొట్లాడి తెచ్చుకున్న మండలాన్ని నేడు తరలించడం మంచిది కాదని హెచ్చరించారు. ఇది బాలాపూర్ గ్రామ ప్రజలకు అవమానకరంగా భావించవలసి వస్తుందని అన్నారు. బాలాపూర్ మండలానికి ఒక పేరు ఉందని, బాలాపూర్ కు ఈ పరిస్థితి కల్పించడం గ్రామ ప్రజలచే ఎన్నుకోబడ్డ గ్రామ ప్రజాప్రతినిధులు ఈ విషయంలో నోరు మెదపకపోవడం ఆసియాస్పదమని అన్నారు. బాలాపూర్ మండలాన్ని బడంగ్పేట్ కు ఎందుకు తరలించారు. బాలాపూర్ గ్రామ ప్రజలకు వివరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఓట్ల రాజకీయాలు తప్ప ఎన్నికల్లో ఓట్లు తప్ప ప్రజాసమస్యలు వీరికి పట్టవా... ప్రభుత్వ కార్యాలయాలు పక్క గ్రామాలకు తరలిస్తుంటే కళ్ళులేని చూడలేని వ్యవస్థగా ఈనాడు బాలాపూర్ ప్రజాప్రతినిధులు తయారయ్యారని, మీరు చేస్తున్న మోసాలను ఎండగడుతూ రాబోయే రోజుల్లో వీరికి బాలాపూర్ గ్రామ ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు.నిరసన తెలిపిన అఖిలపక్ష నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కోఆప్షన్ సభ్యులు జి.రఘునందన్ చారి, రజాక సంఘం రాష్ట్ర నాయకులు అంజా బాల్రాజ్, బిజెపి ఎస్సీ మోర్చ మెంబర్ గడ్డం వెంకటేష్, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ఎస్ సహకార బ్యాంక్ డైరెక్టర్ చిగిరింత శ్రీరామ్ రెడ్డి, దొడ్డి శ్రీశైలం, బి ఆర్ఎస్ కంటెస్టెంట్ కార్పొరేటర్ తిమ్మని గిరీష్, బిజెపి ఎస్సీ మోర్చ జిల్లా సెక్రెటరీ గుండే నాగార్జున బాబు, బీజేవైఎం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ జూరాల ప్రభాకర్, విజయ్, తులసి రామ్, అరవింద్ కుమార్, మధు, తేజ, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతల చిన్న డీకే నరసింహ, ఎస్ కృష్ణ, రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బోర్ర రవి మాదిగ కాలనీవాసులు అఖిలపక్ష కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

బాలాపూర్ మేజర్ న్యూస్( మే 21):మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ వార్డు 14వ వార్డు సర్వే నెంబర్లు 132, 137, 138, 139 లో ఆర్ సి ఐ రహదారిలో ఇరువైపులా సాగు చేసే వ్యవసాయ భూములలో లే అవుటు ఏర్పాటు చేయకుండా మునిసిపల్ ఆదాయానికి గండి కొడుతూ స్థలాలను చదును చేసి నిర్మాణాలు అనుమతి తీసుకోకుండా రేకుల షెడ్ల నిర్మాణం చేస్తున్నారని కార్పొరేషన్ 13వ వార్డు కార్పొరేటర్ నరేంద్ర కుమార్ (నందు) పలువురు కార్పొరేటర్లు కలిసి జిల్లా కలెక్టర్ శశాంక కి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన కలెక్టర్ కు ఒక విజ్ఞప్తి చేస్తూ మీర్పేట్ మున్సిపల్ కార్యాలయంలో ఇట్టి నిర్మాణాల గురించి ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం సదరు యజమానులకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ కు ఆదాయం రాకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్న భూ యజమానులు అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తూ అక్రమ నిర్మాణాన్ని సక్రమ నిర్మాణంగా మార్చుకుంటూ పలు నిర్మాణాలు చేస్తున్న వాటిలో హోటల్లు,మార్బుల్ షాపులు వెల్డింగ్ షాపులు ఇసుక దుంగలు ఫర్నిచర్ షాపులు స్టీల్ షాపులు కారు రిపేరింగ్ షెడ్లు వివిధ రకాల గోదాములు అన్ని కూడా రేకుల షెడ్లలో నిర్మాణం చేసి ఇంటి నెంబర్లు తీసుకొని రెగ్యులర్ అయ్యే చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సుమారు ఒక్కొక్క నిర్మాణం 500 గజాల స్థలంలో పై మాటే ఇక్కడ నిర్మాణం చేసిన వాటికి అనుమతులు ఉన్నాయా లేవా అని ఒకవేళ ఉంటే అనుమతి కాపీని మాకు చూపించాలని అడిగే నాథుడు కరువయ్యారని అన్నారు. అదేవిధంగా లేని వాటికి వెంటనే చట్టరీత్యా చర్య తీసుకుని అట్టివాటిని తొలగించాలని మరలా ఎవరు నిర్మాణం చేసినా అనుమతి



తప్పనిసరి చేయాలని వ్యవసాయ భూములలో లేఅవుట్లు చేయకుండా అక్రమ షెడ్ల నిర్మాణం చేసిరా మరి చేస్తున్న వారికి నోటీసులు పంపించాలని, అక్రమ నిర్మాణాలను సక్రమం చేయకుండా మునిసిపల్ కార్యాలయానికి ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని 13వ వార్డు కార్పొరేటర్ నందకుమార్ తెలియజేశారు. బాలాపూర్ చౌరస్తాలో మల్టీప్లెక్స్ నిర్మాణం చేస్తున్న రెండు చోట్ల అనుమతి తీసుకున్న ప్రకారం కాకుండా అక్రమంగా సెల్లార్లు అది కూడా చాలా లోతుగా తవ్వుతూ పక్కన బస్తీ నందు కూలిపోయే విధంగా తవ్వడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్, వేముల నరసింహ, శ్రావణ్ కుమార్, మోడల్ బాలకృష్ణ, జిల్లల అరుణ ప్రభాకర్ రెడ్డి, గౌరీ శంకర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ కు వినతి అందజేశారు.

## రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం - సాంకేతిక రంగాల్లో పురోగమించడం రాజీవ్ చలువే

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 21) : దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మంగళవారం మాజీ ప్రధాని కీర్తి శేషులు రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమించేందుకు రాజీవ్ గాంధీ కీలక నిర్ణయాలను తీసుకున్నారన్నారు. అతి చిన్న వయసులో ప్రధాన మంత్రిగా ఎంపికై దేశ సేవలో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. నేడు భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఈ స్థాయిలో పురోగమిస్తుంది అంటే దానికి రాజీవ్ గాంధీ సేవలే నిదర్శనం అని అన్నారు. రాజకీయాల్లో ఎంతో విలువలు పాటించేవారని, రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కొనసాగించాలని సూచించారు. రాజీవ్ గాంధీ ఆశయాల అడుగుజాడలలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలో సోనియాగాంధీ రాహుల్ గాంధీల ఆశీస్సులతో ప్రజాపాలన అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి అంజయ్య గుప్తా, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్చార్జ్ అజీమ్, మండల్ మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్, టౌన్ అధ్యక్షులు రమేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డేవిడ్, మల్లేష్, నరసింహ, పెంటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, శ్రీను, సురేష్, పురుషోత్తం, యాదయ్య, మైసయ్య, శేఖర్, రేణు రెడ్డి, శివ, పాండు, శశి తదితరులు పాల్గొన్నారు.

## పేరమండ్ల చిన్న రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 21) : మండల కేంద్రానికి చెందిన పేరుమళ్ళ రాములు మంగళవారం మృతి చెందగా రాములు మృతి విషయం తెలుసుకొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడు పేరుమల్ల చిన్న రాములు కుటుంబాన్ని పరామర్శించి బాదిత కుటుంబానికి తన వంతు సహకారంగా తలకొండపల్లి మాజీ సర్పంచి దోమ మోహన్ రెడ్డి చేతుల మీదుగా మృతుని కుమారుడు సునీల్‌కు 3వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు పెంటయ్య, తలకొండపల్లి గ్రామ అధ్యక్షులు పెరుమల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, మైసయ్య, వెంకటేష్, యాదగిరి, గణేషు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అనూష పై చదువులకు జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ చేయూత



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 21) : నిలయ్‌గూడ గ్రామము త్రిపురారం మండలం నల్లగొండ జిల్లాకు చెందిన అలకుంట అనూష ఇంటర్మీడియట్ ఎంపిసీ గ్రూప్‌లో 967 సాదించింది. అనూష పై చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో ఉప్పల చారలబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటీసి, మీషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్‌ని మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో సంప్రదించారు. వెంటనే స్పందించాన ఉప్పల వెంకటేష్ అనూష ను శాలువాతో సన్మానించి అనూష బిటెక్ సిఎస్ఈ పై చదువుల కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఎప్పుడు అండగా ఉంటుందని ట్రస్టు ద్వారా అమ్మాయిని చదివిస్తున్నాని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనూష తండ్రి ఎంకన్న, తల్లి శ్రీదేవి, తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్‌జాల్‌లో శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 21) : మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ వేదాద్రి లక్ష్మినరసింహ స్వామి జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నార్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గూడ నరసింహ శర్మ, శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో నరసింహస్వామికి అభిషేకం, పుష్పార్చన అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వేదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామిని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శ్రీనివాస్‌మూర్తి శ్రీనివాస్‌యాదవ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు మురళి శర్మ, శరత్ చంద్ర శర్మ, ఎంపీటీసీ అంబాజి, నరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, అశోక్, రాజేందర్ రెడ్డి, రవి, నర్సింహ, మాధవులు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

### ఈరోజు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్( మే 21 ): చెట్ల కొమ్మలు కొట్టి వేస్తున్న నేపథ్యంలో ఈనెల 22వ తేదీ బుధవారం నాడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఏఈ ఆపరేషన్ లెనిన్ నగర్ సిహెచ్ నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నాడు 11 కేవీ ట్రాన్స్ఫార్మర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు అల్మాస్గూడ పీడర్ పరిధిలో ప్రశాంతి పరిధిలో ఒంటిగంట నుండి రెండు 30 కి సీఎంఆర్ నగర్ పరిధిలో 3:30 నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని అందుకు వినియోగదారులు సహ కరిం చాలని కోరారు. అల్మాస్గూడ సాయి ప్రభు హోమ్స్, హరిత హోమ్స్, శివ నారా యణ పురం కాలనీ, సీతా హోమ్స్, నవయుగ ఎన్క్లేవ్ సాయి బాలాజీ టౌన్షిప్, షిరిడి నగర్, సి ఎం ఆర్ సి వై ఆర్ కాలనీ ఆర్ జీకే క్వార్టర్స్ మారుతి నగర్ మాధు రపురి ఎస్ ఎస్ రెడ్డి కాలనీ మహాలక్ష్మి నగర్ సాయి కృష్ణ కాలనీ రామిడి హిల్స్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.